P Venkat Rao
State President
: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.13/2023/SP/TS Date: 20-03-2023

# ఇచ్చుట–క్షమించుట (GIVING AND FORGIVING)

## (2023 మార్చ్ 24 నుండి ఏప్రిల్ 24 వరకు)

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

అంశము: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆరాధనా మహోత్సవము

శ్రీ సత్యసాయి సేవా సంస్థలలోని సభ్యులు, భక్తులమైన మనమందరం నిరంతరముగా ఆధ్యాత్మిక సాధన చేస్తూ, స్వీయ పరివర్తన దిశగా పయనించడమే శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఏకైక లక్ష్యము. నిరంతరము చేయవలసిన ఈ సాధనను మరింత దృఢతరము చేయుటకు ప్రతిసంవత్సరము వలె, ఈ సంవత్సరము కూడా 2023 మార్చ్ 24 వ తేదీ నుండి 2023 ఏప్రిల్ 24 వ తేదీ వరకు మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆరాధనా మహోత్సవమునకు ముందు నెల రోజులు "ఇచ్చుట-క్షమించుట" (Giving and Forgiving) పేరుతో సేవా సాధనా మాసంగా పాటించుకుందాం.

ఈ సమయములో మనందరం మన మనస్సులను స్వామివారి దివ్య వైభవంతో నింపుకొని నిరంతర నామస్మరణతో, నిత్యసాధనలో గడుపుదాం. నిస్వార్థమైన ఆలోచనలతో, త్యాగ గుణములతో, ప్రేమ భావనలతో "ఇచ్చుట-క్షమించుట" (Giving and Forgiving) అనే ఆరాధనా మాసముగా పరిగణించి ఆచరిద్దాం తద్వారా భగవాన్ బాబావారు కల్పించిన మహా ఉద్యమానికి

మన వంతు కర్తవ్యాన్ని త్రికరణశుద్ధిగా నిర్వర్తించి బాబావారి యెడల మనకు గల భక్తిని, ప్రేమను మరింత దృఢపరచుకుందాం. ఎంతో ప్రేమతో, దయతో బాబావారు సూచించి, ఆచరించి, తిరిగి మనకు నేర్పించిన ప్రేమను, సేవను, విజ్ఞతను, విచక్షణను మరింత శ్రద్ధా భక్తులతో అమలుపరచి "నేను అనే స్వార్థ భావము నుండి సాయి అనే దివ్య భావమునకు" ( I to SAI ) ప్రయాణిద్దాం.

## *ఆరాధనా మాసంలో పాటించవలసిన సాధన అంశములు:*

**(2023 మార్చ్ 24 వ తేదీ నుండి 2023 ఏప్రిల్ 24 వ తేదీ వరకు)**

### వ్యక్తిగత సాధనలు:

*ఇట్టి నిత్య ప్రభాత సాధన కార్యక్రమములలో **1** నుండి **9** వరకు గల సాధనాంశములను సాధ్యమైనంత వరకు ఉదయం **5** గంటల నుండి **8** గంటల మధ్యకాలములో చేసుకొనుట మంచిది. (నగరసంకీర్తన ఉన్నరోజులలో నగరసంకీర్తనలో పాల్గొని ఇంటికి వచ్చిన తరువాత మిగిలిన సాధన చేసుకొనవచ్చు)*

1) ఓంకారం 21 సార్లు
2) శ్రీ సత్యసాయి సుప్రభాతము
3) జ్యోతి ధ్యానము
4) వేదగాయత్రి (11 సార్లు)
5) శ్రీ సత్యసాయి గాయత్రి (11 సార్లు)
6) శ్రీ సత్యసాయి అష్టోత్తర శతనామావళి
7) అసతోమా సద్గమయా_ _ _ మంగళ హారతి
8) విభూతి మంత్రము 3 సార్లు
9) ప్రతినిత్యము కుటుంబ సభ్యులతో కనీసము ఐదు భజనలతో నామస్మరణ.

గమనిక: 10వ అంశము ప్రతిదినము మీకు అనుకూలమైన సమయములలో చేసుకొనవచ్చును.

10) లిఖితనామ జపము (ఒక పేజీ లేదా 108 సార్లు)
11) నవవిధ ప్రవర్తనా నియమావళి (స్వామివారి బోధనలను) నిత్యము ఆచరణలో పెట్టుట.
12) ప్రతి కుటుంబము నుండి అర్హులైన ఒకరికి నిత్యనారాయణ సేవ.

సామూహిక సాధనలు (సమితి స్థాయి) :

1) నామస్మరణ మరియు సేవాసాధనా కార్యక్రమములలో బాలవికాస్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, యువత, ప్రతి సభ్యుడు/సభ్యురాలు పాల్గొనేలా చేయడం.
2) ఆహార పదార్థములు (అమృత కలశములు) అర్హులైన నారాయణులకు అందించడం.
3) ప్రతిరోజు ప్రతి వ్యక్తి దయాగుణమునకు సంబంధించిన ఒక పని చేయడం ఉదా: జంతువులకు, పశుపక్షులకు ఆహారము మరియు నీరు అందించడం.
4) గ్రామసేవ గ్రామాలలో పశువైద్య శిబిరము, వైద్య శిబిరము, పారిశుద్ధ్యం, ఆరోగ్యం గురించి అవగాహన కలిగించడం మొదలగునవి. గ్రామమంతా నమస్మరణతో పవిత్రము చేయుట ముఖ్యము.
5) నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని వారికి అన్నము, వస్త్రములవంటివి అందించడం.
6) వారమునకు ఒకసారి లేదా రెండువారములకు ఒకసారి స్వామివారి గురించి మరియు ''ఇచ్చుట-క్షమించుట'' (Giving and Forgiving) గురించి పది నిమిషములకు మించకుండా చిన్న ప్రసంగం ఏర్పాటు చేయడం.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు